క్లుప్తంగా

మేడే వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కేశంపేట: మండల కేంద్రంలో మేడే వాల్‌పోస్టర్‌ను సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. సీఐటీయూ మండల కన్వీనర్ బేరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల సమక్షంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బేరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధనకు సీఐటీయూ నిరంతరం పోరాటాలు చేస్తోందన్నారు. కార్మికులు, కర్షకులు మేడే వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామస్వామి, బాల్‌రాజు, రాజు, నర్సింహ, యాదయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన విద్యార్థుల క్షేత్రపర్యటన

చేవెళ్ల: గ్రామీణ ప్రాంతంలో రైతుల వ్యవసాయ పద్ధతులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, అనుసరిస్తున్న విధానాలు తదితర వాటి గురించి తెలుసుకోవటంతో పాటు రైతులకు వ్యవసాయ సాంకేతిక పద్ధతులపై మోజర్ల హార్టికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు అవగాహన కల్పించారు. మండలంలోని పలుగుట్ట గ్రామంలో కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ మోజర్ల విద్యార్థులు బుధవారం గ్రామంలో క్షేత్రపర్యటన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యవసాయ సాగు పద్ధతులపై రైతుల పంట పొలాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలో నేర్చుకున్న అంశాలపై గ్రామస్తులతో రూరల్ హార్టికల్చర్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రామ్ ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలో రైతుల నుంచి నేర్చుకున్న అంశాలను ప్రదర్శించారు. రైతుల సమస్యలను వివరించారు. వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. గ్రామం పటం ఏర్పాటు చేసి చూపించారు. రైతులు పాటించాల్సిన సాంకేతికతతో అధిక దిగుబడులను ఎలా సాదించుకోవాలనే అంశాలను వివరించారు. పూల సాగులో తీసుకోవాల్సి మెళకవలను నేర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు సానియా, అఖిల, సంతోష, లావణ్య, ప్రీతి, శారద, స్వాతి, రచన, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అక్షయ తృతీయ సంబురాలు



ఎద్దులకు పూజలు చేస్తున్న రైతులు

షాబాద్: అక్షయ తృతీయ పండుగను బుధవారం భూమి పుత్రులు(రైతులు) ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని ఎర్రోనిగూడ, లక్ష్మారావుగూడ, దైవాలగూడ, బొబ్బిలిగామ, కొమరబండ, దేవునిగడ్డ, తాళ్లపల్లి, అంతిరెడ్డిగూడ, తిమ్మారెడ్డిగూడ బోనగిరిపల్లి తదితర గ్రామాల్లో యోగేశ్వర కృషి భూమాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామాల్లో ఆటాపాటలతో యువతి, యువకులు, మహిళలు శోభాయాత్ర నిర్వహించారు. కృషి భూమిలో రైతులు, మహిళలు గాగళ్లు, గుంటకలతో భూమిని చదును చేస్తూ విత్తనాలు నాటారు. కార్యక్రమంలో అర్చకులు, రైతులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం రావిర్యాల ప్రాథమిక పాఠశాలలో ఇదివరకు ఉపాధ్యాయుడిగా పనిచేసి బదిలీపై వెళ్లిన రవికుమార్ ఆ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి రూ.50వేల విరాళం ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు ఆయన చెక్కు అందజేశారు. అనంతరం గ్రామస్తులు ఉపాధ్యాయుడిని అభినందించి శాలువాతో సత్కరించారు.

బసవేశ్వరుడు అందరికీ ఆదర్శం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నాయకులు

షాద్‌నగర్: బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని మల్లికార్జున కాలనీలో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్యతో పాటు బీసీ సేన నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు అగ్గనూరు విశ్వం, చెంది తిరుపతిరెడ్డి, బస్వం, పట్వారి శ్రావణ్ కుమార్, ప్రవీణ్‌కుమార్, నందు, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

❖ కమ్మదనం గురుకులం హవా



నిశ్విత, 578



సింధు, 575



పల్లవి, 572

షాద్‌నగర్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ విద్యుల్లత తెలిపారు. విద్యార్థిని నిశ్విక 578 మార్కులు, సింధు 575 మార్కులు, పల్లవి 572 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. అదేవిధంగా ప్రవళిక 570, వర్ధని 569 మార్కులు, అమూల్య 563 మార్కులు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

❖ మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు



హన్సిక, 557



ఎస్.దేవ్‌వర్ధన్, 544



స్ఫూర్తి, 550



మనోద్వై, 521

శంకర్‌పల్లి: పదో తరగతి ఫలితాల్లో శంకర్‌పల్లి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. మండలంలోని కొండకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కోడి హన్సిక 557 మార్కులు, ఎస్.దేవ్‌వర్ధన్ 544 మార్కులు, సోషల్ వెల్ఫేర్ పాఠశాల(మొయినాబాద్)లో స్ఫూర్తి 550 మార్కులు సాధించారు. అదేవిధంగా పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో మాల మనోద్వై 521 మార్కులు సాధించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కలిపి 607 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 358 మంది పాస్ కాగా 58 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థులను అభినందించారు.

❖ గురుకుల సత్తా ..



టి.జశ్వంత్, 565



శ్రీశాంత్‌కుమార్, 565



సందీప్‌కుమార్, 560

మొయినాబాద్: పదో తరగతి ఫలితాల్లో గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 76 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 72 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో టి.జశ్వంత్, కె.శ్రీశాంత్‌కుమార్ 565 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ఎం.సందీప్‌కుమార్ 560 మార్కులతో రెండో స్థానంలో నిలిచాడు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ జి.దేవందర్, ఉపాధ్యాయులు అభినందించారు.

❖ ప్రభుత్వ విద్యార్థుల సత్తా



జి.గౌతమి, 525



పి.మానస, 523



సాదియా అంజుమ్, 522

మొయినాబాద్: పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. మండలంలోని కనకమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.గౌతమి 525 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అదేవిధంగా పెద్దమంగళారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.మానస 523 మార్కులు, ఎన్కెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సాదియా అంజుమ్ 522 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈఓ మల్లయ్యతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

66 శాతం ఉత్తీర్ణత..

మొయినాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 66 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 478 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 316 మంది ఉత్తీర్ణులయ్యారు. చిన్నమంగళారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అత్యధికంగా 83 శాతం ఉత్తీర్ణత సాధించగా బాకారం, కనకమామిడి, రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 80 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మండలంలోని తోల్‌కట్ట ఉన్నత పాఠశాల అత్యల్పంగా 37 శాతం ఉత్తీర్ణతతో చివరిస్థానంలో నిలిచింది.

❖ ట్రైబల్ వెల్ఫేర్ 89.47 శాతం పాస్

కొత్తూరు: తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థి కె.ఆంజనేయులు 514 మార్కులు, జెడ్పీహెచ్‌ఎస్ కొత్తూరుకు చెందిన ఎండీ సద్దాం 508, అక్షయ 505 మార్కులు సాధించారు. మండలంలో పదో తరగతి ఫలితాల్లో అత్యధికంగా ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల 89.47 శాతం, అత్యల్పంగా జెడ్పీహెచ్‌ఎస్ సిద్ధాపూర్, పెంజర్ల పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం 55గా ఉంది. ఇదిలా ఉండగా మాంటిస్సోరి పాఠశాలకు చెందిన ఉడగండ్ల కీర్తన 582 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

❖ కొందుర్గులో 62శాతం..



శ్రీనివాస్, 574

కొందుర్గు: పదో తరగతి ఫలితాల్లో కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల విద్యార్థులు పూర్తిగా వెనుకంజ వేశారు. కొందుర్గు మండలంలో మొత్తం 348 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 217 మంది పాసై 62శాతం ఉత్తీర్ణత నమోదైంది. జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో 236 మందికి 122 మంది విద్యార్థులు పాస్‌కాగా 52శాతం ఉత్తీర్ణత నమోదైంది. కొందుర్గు మండలంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలకు చెందిన శ్రీనివాసు 574 మార్కులతో మండల టాపర్‌గా నిలువగా, అదే పాఠశాలకు చెందిన చంద్రకుమార్ రెడ్డి 551 మార్కులతో ద్వితీయ స్థానం సాధించాడు. అదేవిధంగా జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో చౌదరిగూడ ఉన్నత పాఠశాల విద్యార్థులు అనువర్ధన్‌రెడ్డి 473 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా, అదే పాఠశాలకు చెందిన శ్రీనాథ్ 459 మార్కులతో ద్వితీయ స్థానం సాధించాడు. కాగా ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పూర్తిగా పడిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

❖ కేశంపేటలో 72.7 శాతం..

కేశంపేట: మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలు 08, కేజీబీవీ, మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే పాఠశాలల్లో మొత్తం 72.7శాతం ఉత్తీర్ణత సాధించారు. మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే పాఠశాల విద్యార్థి రితీష్‌రెడ్డి 568 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. పాపిరెడ్డిగూడ పాఠశాల విద్యార్థిని అర్చన 546 మార్కులు సాధించింది. కేశంపేట పాఠశాల విద్యార్థి వరుణ్ 530 మార్కులు సాధించాడు. కొత్తపేట జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి ఓంకార్ 525 మార్కులు సాధించాడు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.



రితీష్‌రెడ్డి, 568



అర్చన, 546



వరుణ్, 530



ఓంకార్, 525

‘పది’లో విద్యార్థుల ప్రతిభ

- వందశాతం ఉత్తీర్ణతతో కొకుంట్ల పాఠశాల మొదటిస్థానం
- ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, అధికారులు అభినందించారు.



చేవెళ్ల ఆదర్శ పాఠశాల



వై.సంజన, 553



గుర్రం దీక్షిత, 546



వడ్డెవైష్ణవి, 541



అల్లి నిహారిక, 526

చేవెళ్ల: పదో తరగతి ఫలితాల్లో చేవెళ్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. చేవెళ్ల మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు 25వరకు ఉన్నాయి. మండలంలో అన్ని పాఠశాలల్లో 85.55శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు మండల విద్యాధికారి ఎల్. పురన్‌దాస్ తెలిపారు. 25 ఉన్నత పాఠశాలల్లో 17 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు కాగా 6 ప్రైవేటు పాఠశాలలు, 2 గురుకులాలు ఉన్నాయి. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఆదర్శ విద్యార్థుల హవా

మండలంలోని ఆదర్శ పాఠశాలలో 86 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఆదర్శ పాఠశాలలో అత్యధికంగా 18 మంది విద్యార్థులు 500లకుపైగా మార్కులు సాధించారు. వీరిలో వై.సంజన 553, గుర్రం దీక్షిత 546, బొమ్మ సాహితీ 543, మోహిన్ సుల్తాన్ 535, మల్క నిహారిక 533, సహస్ర 527, అల్లి నిహారిక 526 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. కొకుంట్ల పాఠశాలలో 15 మంది విద్యార్థులకు 15 మంది ఉత్తీర్ణత సాధించి మండలంలో వందశాతం ఫలితాలు సాదించిన పాఠశాలగా మొదటిస్థానంలో నిలిచింది. ఈ పాఠశాలలో సీహెచ్ మీనాక్షి 466 మార్కులతో టాపర్‌గా నిలిచింది. అంతారం పాఠశాలకు చెందిన వడ్డె వైష్ణవి 541 మార్కులు, కందవాడ పాఠశాలకు చెందిన ఎండీ అబ్దుల్ గఫర్ 515 మార్కులు సాధించారు.

❖ పదిలో మెరిసిన విద్యార్థులు



రాంచరణ్‌తేజ, 549



స్వాతి, 528



గణేష్, 528

షాద్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఎంఈఓ మనోహర్ తెలిపారు. మండల పరిధిలోని కిషన్‌నగర్ ఉన్నత పాఠశాలలో 90 శాతం, రాయికల్ పాఠశాలలో 74 శాతం, దూసకల్‌లో 73 శాతం, బూర్గుల పాఠశాలలో 69 శాతం, వెల్‌జర్లలో 46 శాతం, మధురాపూర్‌లో 62 శాతం, చించోడ్‌లో 58 శాతం, మొగిలిగిద్దలో 42 శాతం, విఠ్యాలలో 42 శాతం, ఫరూఖ్‌నగర్ ఉన్నత పాఠశాలలో 63 శాతం, పట్టణంలోని పద్మావతీ కాలనీలో ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 63 శాతం, బాలికల ఉన్నత పాఠశాలలో 74శాతం, ఉర్దూ మీడియం పాఠశాలలో 61శాతం, ఫరూఖ్‌నగర్ కేజీబీవీలో 59శాతం ఉత్తీర్ణత సాధించారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులు వీరే..

పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థి రాంచరణ్‌తేజ 549 మార్కులు, గణేష్ 528 మార్కులు సాధించారు. కిషన్‌నగర్ పాఠశాలకు చెందిన స్వాతి 528 మార్కులు, సాత్విక 517 మార్కులు సాధించారు. మొగిలిగిద్ద పాఠశాల చెందిన విద్యార్థి శివకుమార్ 518 మార్కులు, వంశీ 484 మార్కులు సాధించారు. అయితే మండలంలో మొత్తం 821 మంది విద్యార్థులకు గాను 520 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ తెలిపారు. అత్యధికంగా కిషన్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో 39 మంది విద్యార్థులకు 35 మంది పాసై 90శాతం ఉత్తీర్ణత సాధించారు.

❖ షాబాద్ మండలంలో 83.22శాతం ఉత్తీర్ణత



కుమ్మరి వర్షిత, 538



మణికంఠ, 529



వర్ష, 520



సాయిశ్రీ, 511

షాబాద్: పది ఫలితాల్లో షాబాద్ మండలంలో 83.22 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. మండలంలోని మొత్తం 8 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఒకటి మోడల్ పాఠశాల, ఒకటి కేజీబీవీలలో మొత్తం 596 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 496 మంది విద్యార్థులు పాసయ్యారు. మండల కేంద్రంలోని నవజీవన్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎల్.ప్రణతి 582 మార్కులు సాధించి మండల్ టాపర్‌గా నిలిచింది. షాబాద్ మోడల్ పాఠశాలకు చెందిన కుమ్మరి వర్షిత 538 మార్కులు, మహేశ్వరం వర్షకు 520 మార్కులు సాధించారు. తాళ్లపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి మణికంఠ 529 మార్కులు సాధించాడు. సర్దార్‌నగర్ పాఠశాలకు చెందిన సాయిశ్రీ 511 మార్కులు సాధించింది. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈఓతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

❖ మెరిసిన చేవెళ్ల గురుకులం



పి.అఖిల, 561



కె.అనూష, 554



బి.మాధవి, 548



వి.అమూల్య, 548



కె.అంజలి, 548

మొయినాబాద్‌రూరల్: పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. మండల పరిధిలోని తోల్‌కట్ట సమీపంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల చేవెళ్ల బాలికల పాఠశాలలో 78 మందికిగాను 74 మంది ఉత్తీర్ణులై 94.8శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ విద్యార్థుల్లో పి.అఖిల(561/600), కె.అనూష(554/600), బి.మాధవి(548/600), వి.అమూల్య(548/600), కె.అంజలి(548/600) విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల్లో 76శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 744 మందికిగాను 564 మంది ఉత్తీర్ణులయ్యారు. అమ్డాపూర్ పాఠశాల విద్యార్థి సింధు(494), ఎన్కెపల్లి పాఠశాల విద్యార్థి పి.అక్షిత(492) మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.